క్లుప్తంగా

తెలంగాణ కళావేదిక జిల్లా సంయుక్త కార్యదర్శిగా రాజు



రఘునాథపల్లి: మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు, కళాకారుడు పెద్దగోని రాజును తెలంగాణ కళావేదిక జిల్లా సంయుక్త కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు నకిరికంటి కిరణ్‌కుమార్ సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పెద్దగోని రాజు మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజవెల్లి ప్రతాప్, జిల్లా అధ్యక్షుడు గుగ్గిల్ల ఎల్లయ్యలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎంజేఎఫ్ జిల్లా కోశాధికారిగా భాషిపాక ఎల్లేష్



దేవరుప్పుల: మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా కోశాధికారిగా మండల కేంద్రానికి చెందిన భాషిపాక ఎల్లేష్ ఎన్నికైనట్టు ఆ విభాగం జిల్లా కన్వీనర్ కాసాని ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లేష్ మాట్లాడుతూ జిల్లాలోని మాదిగ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పోరాడుతానన్నారు. మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు.

ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా శరత్‌బాబు



జఫర్‌గఢ్: మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన తాటికాయల శరత్ బాబు కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ నల్లా శ్రీరాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శరత్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర చైర్మన్ ప్రీతం, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర, జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ శ్రీరాములుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేలా చూస్తానని ఆయన తెలిపారు.

ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించాలి

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం చిత్తశుద్ధితో పని చేస్తున్నారని తెలిపారు. ఉడుముల భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయండి


బచ్చన్నపేట: జీపీ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నేడు (మంగళవారం) తలపెట్టిన చలో హైదరాబాద్‌కు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని జేఏసీ జిల్లా నాయకుడు కొమురెల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని, జీపీ సిబ్బందిని పీఆర్‌సీ పరిధిలోకి తీసుకురావాలని, జీఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లలిత, ప్రభాకర్, శ్రీనివాస్, రాజు, నాగయ్య, అన్వర్, చంద్రశేఖర్, మురళి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన పద్మశాలీలు



జనగామ: తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్ నామినేషన్‌కు జిల్లా నుంచి అధిక సంఖ్యలో నాయకులు హైదరాబాద్‌కు పలు వాహనాల్లో సోమవారం తరలి వెళ్లారు. శ్రీనివాస్, చింతకింది కృష్ణమూర్తి, కుమార్, లక్ష్మీనారాయణ, జనార్దన్, శ్రీను, రమేష్, సమ్మయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరు నుంచి..



చిల్పూరు: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా వల్లకాటి రాజ్‌కుమార్ సోమవారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గజ్జెల దామోదర్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు తరలివెళ్లారు. బందారి రాజ్‌కుమార్, డాక్టర్ వేముల వెంకటేశ్వర్లు, పేరాల నాగభూషణం, డాక్టర్ మేర్గు సుధాకర్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏబీవీపీ మండల అధ్యక్షుడు బూర్ల ఉమేష్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ ఎస్సీ, బీసీ, సాంఘిక సంక్షేమ వసతిగృహాలను ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా హాస్టళ్లలో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యల్ని తెలుసుకున్నారు. హాస్టళ్ల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, హాస్టళ్ల సమస్యలకు నిలయంగా ఉన్నాయన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, వార్డెన్లు స్థానికంగా ఉండటం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి హాస్టళ్లలో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ప్రణయ్, శివ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి

ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు డి.సుమ డిమాండ్ చేశారు. ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లను ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా సుమ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్టళ్ల విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. హాస్టళ్లలో మౌలిక సౌకర్యాలు లేవని, కేజీబీవీలో విద్యార్థులకు మెడికల్ కిట్లు లేవన్నారు. విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలని, హాస్టళ్లలో హెల్త్‌క్యాంపులు నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఇందు, ఆర్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి



బచ్చన్నపేట : దిష్టి బొమ్మను దహనం చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు



జఫర్‌గఢ్‌లో..

రఘునాథపల్లి: విద్యార్థి సంఘాల నేతలపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు తక్కువగా కేటాయించారని ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బడ్జెట్ పత్రాలను దహనం చేసి రోడ్డుపై ధర్నా చేసిన నేపథ్యంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దడిగె సందీప్, ధర్మభిక్షంలపై కక్షపూరితంగా కేసులు పెట్టారని ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ విద్యారంగానికి 15 శాతం కేటాయిస్తామని, కేవలం 7.3 శాతం మాత్రమే కేటాయించడం దారుణమన్నారు. అక్రమ కేసులు బేషరతుగా ఎత్తివేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

బచ్చన్నపేట: ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంఘాల నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని మండల కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళీ కృష్ణ, సాగర్, అఖిల్, ఉదయ్, ప్రశాంత్, ముఖేష్, సాగర్, చరణ్‌తేజ్, అక్షయ్‌కుమార్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్: ఎస్‌ఎఫ్‌ఐ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సెంటర్‌లో నాయకులు, విద్యార్థులతో కలిసి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్, నాయకులు అర్జున్, శ్రీకాంత్, ఇందు, అర్య, ఇశ్వర్, అజయ్ పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత ప్రబోధ గ్రంథాల ప్రదర్శన



భగవద్గీతపై ప్రచారం చేస్తున్న జ్ఞాన వేదిక సభ్యులు

దేవరుప్పుల: మండలంలోని చిన్నమడూరులో త్రైతసిద్ధాంత, ప్రబోధాల ఆవశ్యకతను తెలుపుతూ సేవాసమితి, హిందూ జ్ఞాన వేదిక జనగామ, భువనగిరి, చేర్యాల, తొర్రూరు కమిటీల సభ్యుల ఆధ్వర్యంలో ప్రచారాన్ని ఇంటింటా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధి దేవేందర్ మాట్లాడుతూ భగవద్గీత పఠనంతో మానవజీవన విధానంలో సమూలమైన మార్పులతో సమాజ హితం కోరేలా సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక ప్రతినిధులు శంకర్, లక్ష్మీనారాయణ, లింగస్వామి, సాయిరాజ్, యాదగిరి, ఉపేందర్, కోటి, లత, మిన్ను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అభినందనీయం



పాలకుర్తి టౌన్: విధి నిర్వహణతో పాటు శాంతి భద్రతలను కాపాడటంలో పోలీస్ కానిస్టేబుళ్ల సేవలు అభినందనీయమని సీఐ గట్ల మహేందర్‌రెడ్డి కొనియాడారు. పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో పని చేసి పదోన్నతితో పాటు బదిలీపై వెళ్తున్న కానిస్టేబుళ్లను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. ఉద్యోగికి బదిలీ సహజమని అన్నారు. పదోన్నతి, బదిలీపై వెళ్తున్న శ్రీనివాస్, యాకాంబరం, డి.శ్రీనివాస్, భాస్కర్, రాజేందర్, శివకుమార్, శ్రావణ్‌నాయక్, సోమేశ్వర్‌లను సన్మానించారు. ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

పాలకుర్తి టౌన్ : అనారోగ్యంతో బాధపడుతున్న మండల కేంద్రాకి చెందిన చారగొండ్ల శివ, ఎడవెల్లి స్వరూపను, ఇటీవల మృతి చెందిని జిట్టబోయిన సోమయ్య కుటుంబాన్ని మాజీ మంత్రి దయాకర్ రావు సోమవారం పరామర్శించారు. ఆయన వెంట పసునూరి నవీన్, మచ్చర్ల పుల్లయ్య, నల్లా నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు: మండల కేంద్రానికి చెందిన బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పిట్టల రమేశ్ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని సోమవారం స్వగ్రామానికి చేరుకున్నాడు. విషయం తెలిసిన పార్టీ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్‌యాదవ్, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు బాల్నె శ్రీనివాస్‌లు రమేశ్‌ను పరామర్శించారు. తోట శ్రీనివాస్, పెండ్యాల దిలీప్, వెలిశాల శ్రీనివాస్, ముక్కెర శ్రవణ్, తోట రంజిత్, శైలేష్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

దేవరుప్పుల మండలంలో..

దేవరుప్పుల: మండలంలోని అప్పిరెడ్డిపల్లె, ధర్మగడ్డతండాలో ముగ్గురు అకాల మృతి చెందారు. కాగా బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు సోమవారం రాత్రి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు కాసారపు ధర్మారెడ్డి, ఇనుముల నాగరాజు, గణేష్, బోనగిరి యాకస్వామి, నల్ల యాదగిరి, రామచంద్రునాయక్ తదితరులు ఉన్నారు.

సమాజ సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం

పాలకుర్తి టౌన్: సమాజ సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ కార్యక్రమాలు నిర్వహిస్తుందని క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి 24వ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్లబ్ నూతన అధ్యక్షుడిగా మాచర్ల పుల్లయ్య, కార్యదర్శిగా చిదురాల మహేందర్, కోశాధికారిగా పబ్బ సంతోష్ తోపాటు క్లబ్ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. లవకుమార్‌రెడ్డి, తమ్మెర లక్ష్మీనర్సింహారావు, హబీబ్, భాస్కర్‌రెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

జనగామ: పట్టణంలోని ఏసీరెడ్డి నగర్‌లో సీపీఎం నాయకుడు బొల్లం దాసు ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, బొట్ల శ్రీనివాస్, బూడిద గోపీ, విజేందర్ ఉన్నారు.

వెల్దిలో..

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన గుడిపాటి నర్సయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకుడు, మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు పార్టీ నాయకులతో కలిసి వెల్ది గ్రామానికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రోదిస్తున్న మృతుడి కుమారుడు రాజ్‌కుమార్‌ను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

పల్లె ప్రకృతి వనంతో పాఠశాలలో అపరిశుభ్రత

రఘునాథపల్లి: మండలంలోని అశ్వరావుపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలోని పల్లె ప్రకృతి వనం కారణంగా విద్యార్థులకు అపరిశుభ్రతతో పాటు నిత్యం కోతులు, పాముల బెడద నెలకొంది. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాన్ని ఎవరూ పట్టించుకోక పోవడంతో అల్లుకుపోయిన చెట్లు, చెత్తా చెదారంతో కోతులు, పాములు సంచరిస్తున్నాయి. పల్లె ప్రకృతి వనం నిర్వహణ లేక పాఠశాల ఆవరణ అపరిశుభ్రత తాండవిస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఒక్కోసారి పాములు, కోతులు తరగతి గదిలోకి వస్తుండంతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. పల్లె ప్రకృతి వనాన్ని మరో చోటికి తరలించాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల ఆవరణలోని పల్లె ప్రకృతి వనాన్ని మరో చోటకు తరలించాలని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

చోరీకి పాల్పడిన దొంగ అరెస్ట్

పాలకుర్తి టౌన్: జల్సాలకు అలవాటుపడి మండల కేంద్రంలో ఈనెల 25న కిరాణం షాపులో చోరీకి పాల్పడిని దొంగను అరెస్టు చేసినట్లు పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఎస్సై మోడం సాయిప్రసన్నకుమార్‌తో కలిసి వివరాలను సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం చందూరు గ్రామానికి చెందిన కత్తి అశోక్ కూలీ పనుల ద్వారా వచ్చే ఆదాయం సరిపోక దొంగతానాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈనెల 25న రాత్రి పాలకుర్తి గ్రామానికి చెందని నరసింహుల ప్రకాశం కిరాణం షాపులో చోరీకి పాల్పడ్డాడు. ఎస్సై లింగారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని విస్నూర్ బస్‌స్టాప్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటో నుంచి అనుమానస్పదంగా దిగిపోయే ప్రయత్నం చేయాగా అశోక్‌ను పట్టుకొని విచారించగా పాలకుర్తిలో కిరాణం షాపులో చోరీ చేసినట్టు ఒప్పుకున్నాడు. షాపు నుంచి దొంగిలించిన రూ.4వేలతో పాటు సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. అశోక్‌ను పట్టుకున్న ఎస్సై లింగారెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ సోమిరెడ్డి, కానిస్టేబుల్ రాజ్‌కుమార్, యాకయ్య, నరేష్‌లను అభినందించారు.

దుర్గామాత ఆలయంలో చోరీ



బచ్చన్నపేట: మండలంలోని వంగ సుదర్శన్‌రెడ్డి నగర్ గ్రామంలోని దుర్గామాత ఆలయంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. ఆలయ పూజారి మధు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగా పూజారి ఆదివారం రాత్రి గుడికి తాళం వేసి వెళ్లాడు. సోమవారం ఉదయం వచ్చి చూడగా తలుపు తాళాలు పగులగొట్టి ఉన్నాయి. దొంగలు హుండీ, అమ్మవారి ముక్కుపుడక, దుద్దులు(అరతులం) చోరీ చేశారు. కాగా, ఘటనా స్థలానికి ఎస్సై కంకల సతీష్ చేరుకొని పూజారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి



మాట్లాడుతున్న రాజారెడ్డి

జఫర్‌గఢ్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలుపించుకునేందుకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో పార్టీ మండల నాయకుడు యాకూబ్‌పాషా అధ్యక్షతన సోమవారం నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, రాష్ట్ర సమితి సభ్యురాలు పాతురి సుగుణమ్మ, మండల కార్యదర్శి జువారి రమేశ్, నాయకులు గట్టుమల్లు, కూరపాటి చంద్రమౌళి, పెండ్యాల సమ్మయ్య పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి



నినాదాలు చేస్తున్న నాయకులు

నర్మెట: కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కేఎస్‌ఆర్ గార్డెన్‌లో మండల అధ్యక్షుడు ధరావత్ రాజునాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు పని చేయాలన్నారు.

ఎస్సైకి సన్మానం..

మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నగేష్‌ను బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. జిల్లా కార్యదర్శి సాక్యం అనిల్‌కుమార్, కిషన్, ఆంజనేయులు, శ్రీనివాస్, చెవుల రాజు, కొన్నె రాజు, సిద్దులు, కొమురెల్లి, ప్రభాకర్, అవినాష్, సుధాకర్, శివ, మురళి, అశ్విని, శివారెడ్డి పాల్గొన్నారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి



ఎల్‌ఈడీ బల్బు అందజేస్తున్న ఎస్సై చింత రాజు

లింగాలఘణపురం: యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని, అందుకు ఆటను ఎంచుకోవాలని ఎస్సై చింత రాజు అన్నారు. మండల కేంద్రంలోని యువకులు షటిల్ బ్యాడ్మింటన్ ఆడుకొనేందుకు విద్యుత్ వెలుగు కావాలని కోరగా సోమవారం రూ.3వేలతో ఎల్‌ఈడీ బల్బును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గంజాయి, మద్యం, గుట్కాలకు అలవాటు పడకుండా సాయంత్రం వేళలలో ఆటలు ఆడుకోవాలని సూచించారు. దీంతో మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక దారుఢ్యం కూడా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రాజేశ్, యువకులు మల్లేశం, నరేశ్, ప్రవీణ్, మహేందర్, జగన్, మహేశ్, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ అధ్యక్షుడికి సన్మానం



మహేందర్‌ను సత్కరిస్తున్న నాయకులు

జనగామ/బచ్చన్నపేట: జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమితులైన గనిపాక మహేందర్‌ను సోమవారం పలువురు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కిసాన్ సెల్ రాష్ట్ర, నియోజకవర్గ కోఆర్డినేటర్లు నిడిగొండ శ్రీనివాస్, జంగిటి నరేష్, మున్సిపల్, మార్కెట్ మాజీ చైర్మన్లు ఎర్రమల్ల సుధాకర్, వేమెళ్ల సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచె రాములు, జిల్లా కార్యదర్శి ఉడత రవి యాదవ్, చింతకింది మల్లేష్ తదితరులు ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



పిచ్చి మొక్కలు తొలగిస్తున్న కార్మికులు

బచ్చన్నపేట: ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండలంలోని గోపాల్‌నగర్ జీపీ కార్యదర్శి మోకు కవిత అన్నారు. సోమవారం ఆమె వీధుల్లో మొలిచిన పిచ్చిమొక్కలను జీపీ సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు సోకకుండా పరిసరాల శుభ్రత పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో తాగు నీటి ఇబ్బంది, ఇతర సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. కారోబార్ కొండ లలిత, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బంది లేక ఇబ్బంది

- బ్యాంకులో సేవలకు ఆటంకం
- అదనపు ఉద్యోగులను కేటాయించాలని వినియోగదారుల వేడుకోలు



బచ్చన్నపేటలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో సరిపడా ఉద్యోగులు లేకపోవడంతో వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ బ్యాంకులో 30 గ్రామాల ఖాతాదారులు మొత్తం 35వేల మంది ఉన్నారు. 550 మహిళా సంఘాల సభ్యులు 6,000 మంది ఉన్నారు. ప్రస్తుతం బ్యాంకులో మేనేజర్‌తో కలిపి సిబ్బంది నలుగురు మాత్రమే ఉన్నారు. ఇంతకు ముందు ఉన్న సిబ్బందిలో ఒకరు బదిలీ కాగా మరొకరు దీర్ఘకాల సెలవుపై వెళ్లారు. బ్యాంకులో కార్యాకలాపాలు సజావుగా సాగాలంటే ఎనిమిది మంది ఉద్యోగులు అవసరం. రోజూ వందలాది మంది ఖాతాదారులు వచ్చి వెళ్తుంటారు. మహిళలు, రైతులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, పెన్షన్ దారులు ఖాతాలను కలిగి ఉన్నారు. బ్యాంకులో లాకర్ సౌకర్యం కూడా ఉండడంతో చాలా మంది విలువైన పత్రాలు, బంగారు ఆభరణాలను దాచుకుంటున్నారు. లాకర్‌లోని వాటిని చూపించేందుకే ఒక ఉద్యోగి అవసరం. బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులు బాలెన్స్ చూసుకోవాలంటే గంట సమయం పడుతోంది. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని మరో నలుగురు ఉద్యోగులను నియమించాలని వినియోగదారులు కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం..



సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉన్న ఖాతాతో లావాదేవీల కోసం బ్యాంకుకు వెళ్తే ఇబ్బంది పడుతున్నాం. కనీసం బ్యాంకు బ్యాలెన్స్ చూసుకోవాలన్నా గంట సమయం పడుతోంది. పాస్‌బుక్ ప్రింట్ తీసుకోవడానికి రోజులు పడుతున్నాయి. అధికారులు వారి పనుల్లో బిజీగా ఉంటున్నారు. అదనపు సిబ్బందిని నియమించాలి.

- అరుకల శ్రీనివాస్, సదాశివపేట

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లా..



బ్యాంకులో సిబ్బంది సరిపడా లేకపోవడంతో పనులు సకాలంలో పూర్తి చేయలేక పోతున్నాం. ఒక్కో రోజు రాత్రి వరకూ సిబ్బందితో లావాదేవీలు పూర్తి చేసి ఇంటికి వెళ్లాల్సి వస్తోంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లా. అదనపు సిబ్బంది కావాలని విన్నవించాను.

- శివశంకర్, బ్యాంక్ మేనేజర్

అనాథల మధ్య జన్మదిన వేడుకలు



దేవరుప్పుల: మండలంలోని గొల్లపల్లికి చెందిన బట్ట సైదులు, భవాణీ కొడుకు సహాని జన్మదిన వేడుకలను అనాథ శరణాలయంలో వృద్ధుల మధ్య సోమవారం ఘనంగా నిర్వహించారు. సహాని పుట్టినరోజు కేక్ వృద్ధులచే కట్‌చేయించి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేసి పండ్లు పంపిణీ చేశారు. వృద్ధుల మధ్య వేడుకలు నిర్వహించడంపై నిర్వహకుడు బ్రహ్మచారి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బట్ట సందీప్, ప్రియాంక, ప్రవీణ్ ,కమలమ్మ, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.